ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 21.06.2024 సమయం 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ వ్యాప్తంగా యోగా కోట్లాది మంది దైనందిన కార్యక్రమంలో భాగమైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. యోగాను నిత్య జీవితంలో భాగంగా అలవర్చుకుంటే అనేక విజయాలకు చేరువవుతామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
3. సింగరేణిని ప్రైవేటీకరించే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.
4. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.

PM - YOGA

ప్రపంచ వ్యాప్తంగా యోగా కోట్లాది మంది దైనందిన కార్యక్రమంలో భాగమైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దేశ, విదేశాల్లో యోగా చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందన్నారు. యోగా డే సందర్భంగా శ్రీనగర్ లోని దాల్ సరస్సు ఒడ్డున నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత పదేళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ యోగా గురువుగా భారత్ మారిందన్నారు. యోగా, ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. మనస్సు, శరీరాన్ని ఏకం చేసి ఆరోగ్యాన్ని అందించే సాధనం యోగా అని వివరించారు. యోగాను జీవన శైలిలో భాగం చేసుకోవాలని ప్రపంచానికి చాటి చెప్పడమే యోగా డే ముఖ్య ఉద్దేశం అన్నారు.

(Desk)

KISHANREDDY

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, తన శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుభేతో కలిసి రాష్ట్రంలో వేడుకలకు నాయకత్వం వహించారు. ఈ ఉదయం హైదరాబాద్‌లోని నిజాం కళాశాల మైదానంలో రాష్ట్రంలోని వివిధ యోగా సంస్థలు, సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. యోగాను నిత్య జీవితంలోకి మార్చుకోవడం వల్ల అన్ని రకాల విజయాలకు చేరువవుతుందని అన్నారు. రోజు యోగా సాధన డాక్టర్‌లా పనిచేస్తుందని చెప్పారు. యోగా అనేది శరీరం, మనస్సు, ఆత్మను ఏకతాటిపైకి తీసుకురావడం తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు.

(బైట్ : కిషన్ రెడ్డి)

(MSL)

BANDI SANJAY – KARIMNAGAR

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడారు. గత పదేళ్లుగా దాదాపు 196 దేశాల్లో యోగ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. శారీరక, మానసిక, అధ్యాత్మిక ప్రయోజనాలు పొందాలంటే యోగ తప్పని సరి అనే అవగాహన సమాజంలో వచ్చిందన్నారు. మెరుగైన జీవనం, సమాజ శ్రేయస్సు కు యోగా దోహదపడుతుందన్నారు.

(బైట్ : బండి సంజయ్)

(PTC)

GOVERNOR – YOGA

రాష్ట్ర గవర్నర్ సీ పి రాధాకృష్ణన్ ఈ రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సమీపంలోని హార్ట్ ఫుల్ నెస్ కన్హా శాంతి వనంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. సుసంపన్నమైన ప్రాచీన భారతీయ వారసత్వంలో యోగా ఒక అంతర్భాగమన్నారు. ఇది అన్ని అభ్యాసకుల శారీరక, మానసిక, భావోద్వేగ శ్రేయస్సును పెంపొందించడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగిస్తుందన్నారు. మనస్సు, శరీరం, ఆత్మ సమతుల్యతను సాధించడంలో యోగా సహాయపడుతుందన్నారు.

(MSL)

AYUSH YOGA – DAMODARA

రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ విభాగం హైదరాబాద్ లోని సంజీవయ్య పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సహా పలువురు ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ

ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతధికారులు పాల్గొన్నారు.

(MSL)

Coal Mines Auction:

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కొద్ది సేపటి క్రితం పదో విడత బొగ్గు గనుల కమర్షియల్ తవ్వకాల వేలాన్ని ప్రారంభించారు. దేశీయ బొగ్గు ఉత్పాదకత పెంచి, దేశ అత్మనిర్భరత సాధన ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ వేలంలో 61 గనులను బ్లాకుగా పరిగణిస్తారు. వీటిలో 24 పూర్తిగా ఎక్స్ప్లోర్ చేయగా మిగిలినవి పాక్షికంగా ఎక్స్ప్లోర్ చేసినవి. కాగా తెలంగాణా లోని ఒక బొగ్గుగని కూడా ఈ వేలంలో ఉండాగా, ఒడిషాలో అత్యధికంగా 16 గనులు, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘుడ్ రాష్ట్రాలలో 15 చొప్పున ఉన్నాయి. బొగ్గు గనుల శాఖ కార్యదర్శి అమృత లాల్ మీనా మాట్లాడుతూ, బొగ్గుగనుల వేలం విధానాన్ని ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ వేలం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పూర్తిగా ఆన్ లైన్ పద్దతిలో జరుగుతుందని చెప్పారు. ఈ ఏడాది దేశంలో మొత్తం 180 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలియచేశారు.

(MSL)

CM – POCHARAM

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఇరువురు నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని తన నివాసానికి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలపై ఇరువురు నేతలు కొద్ది సేపు చర్చించుకున్నారు.

(CMO)

BANDI SANJAY – SINGARENI

సింగరేణిని ప్రైవేటీకరించే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లో ఆయన ఈ రోజు మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రామగుండం వచ్చిన సందర్భంగా సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారని గుర్తు చేశారు. సింగరేణిలో కేంద్రానిది 49 శాతం వాటా మాత్రమే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం వరకు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా సింగరేణి ప్రైవేటీకరించడం సాధ్యం కాదన్నారు.

(PTC)

CM - JAI SHANKAR

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులులు అర్పించారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సందేశంలో పేర్కొన్నారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయటంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

(PN)

YOGA - KHAMMAM

అనేక రకాల శారీరక, మానసిక రోగాలను దూరం చేసే శక్తి యోగాకు ఉందని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు పేద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి రాజగోపాల్ మాట్లాడుతూ... మెరుగైన ఆరోగ్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు యోగాను అభ్యసించాలని పిలుపునిచ్చారు.

(PTC)

YOGA - WARANGAL

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలో  నెహ్రూ యువ కేంద్ర, జిల్లా యువజన క్రీడల, ఆయుష్ శాఖలు సంయుక్తంగా  యోగా అభ్యాసనాలు నిర్వహించారు.  కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని  యోగాసనాలు వేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ...  మన ప్రాచీన జీవన విధానంలో యోగ ఒక భాగమని అన్నారు.  యోగా ప్రతి ఒక్కరూ చేయవలసిన అవసరాన్ని  వివరించారు.  యోగా మన శారీరక,  మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతుందని వెల్లడించారు.

(PTC)

YOGA - MAHABOOBABAD

యోగాసనాలుమానసిక ఉల్లాసానికి... శరీర దారుఢ్యానికి దోహదం చేస్తాయని మహబూబాబాద్  జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రం లోని కోర్టు ఆవరణలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.  ఈ సందర్బంగా యోగాసనాల్లో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఇతర ప్రముఖులను ఉద్దేశించిన ఆయన మాట్లాడారు.  ఆరోగ్యంగా ఉండాలంటే రోజు శరీరానికి తగినంత శ్రమ ఉండాలని, యోగాసనాల ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చునని  అన్నారు. ఈ యోగా ప్రాముఖ్యతను గుర్తించి ప్రపంచం లోని  177 దేశాలు ఆచరిస్తున్నాయని తెలిపారు.

(PTC)

YOGA - ADILABAD

ప్రతి ఒక్కరు విధిగా యోగను అలవాటు చేసుకుని శరీరక, మానసికంగా అరోగ్యంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదిలాబాద్ ఆయూష్ విభాగం అద్వర్యంలో రెవెన్యూ గార్డెన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు పాయల్ శంకర్ పాల్గొని జ్యోతి వెలిగించారు. అనతరం యోగ చేశారు.ఈ కార్యక్రమంలో

ఆయూష్ విభాగం అధికారు, పురప్రముఖులు, విద్యార్థిలు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

(PTC)

TS RAINS

రాష్ట్రంలో ఈరోజు పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల పరిధిలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలియచేసింది.

(PN)